ప్రేమే ముక్తిమార్గం

రచన :
శ్రీ జెయ్‌కుమార్

అక్కడో కొండ ఇంద్ర కీలాది (అంటే మనకు తెలుసు దుర్గమాంబాలయమున్న। కొండ) దానినానుకొనుందో నగరము. ఆ నగరానికి మధ్యలో నుందో చిన్న కొండ. ఏ మహానుభావుని దయవల్ల అంటే యీ ట్వంటియత్ సెంచరీలో మినిస్టర్ మహాశయులే కదా-దానికి చక్కగా రూపురేఖలు తీర్చబడి సినిమా ఔట్‌డోర్ షూటింగ్‌ల ప్రదేశముగా చలనచిత్ర పరిశ్రమ కుపయోగిగా నున్నది.

శిఖరాగ్రమున ఫ్లోర్డ్ గ్రూపింగ్ కలర్డ్ లేంప్స్‌తో బాబూజి ప్రతిమగల ఎత్తైన స్తూపము-వర్ణములుగల సాలరాళ్లతో పొదగబడిన ఫోర్‌తో మనోరంజకముగా నుంటుంది. గిరికి మధ్యనో ప్రక్కధ్వని ప్రకాశదర్శనీ మనోహరంగా ఉంటుంది. రింగ్ ఆకారములో వేయబడిన పట్టాలతో చిన్నరైలు బండి, 'రైల్ షెడ్' ఆధునిక సౌకర్యాలు కలిగి వింత పుట్టుంది. కొంచెము దిగువలో స్మారక గ్రంథాలయము. ప్రాంగణములో తారాపథాన్నందు కుంటున్న నాజిల్స్‌తో ఫౌంటెయిన్-అడుగు భాగంలో అమర్చబడిన రంగు రంగుల వాటర్ ప్రూఫ్ లైట్స్‌తో కన్నులకు మిరుమిట్లు గొల్పుతూంది. గ్రంథాలయములో ప్రవేశించుటకు ముందు మెట్ల నారోహించాలి - ఆరోహించే మెట్లు 'స్పియర్ షేప్'లో వుంటాయి. ఆమధ్య కాశీస్థలంలో ప్రకృతి సహజ సహజమైన పూల మొక్కలతో చూడ ముచ్చటగా నుంటుంది. ముంగిట (వాకిలి) గుండ్రటి ఆకారములో చుట్టూ సిమెంట్ బెంచీ అమర్చబడి పార్కునుబోలువచ్చన్నట్లుంది. అక్కడో మూల ప్రయాణికుల సౌకర్యార్థము చలివేంద్రము ఏర్పాటు చేయబడింది.

మోటార్ వెహికిల్స్ రాకపోకల కనువుగా కంపుతో సాంపైన రాజమార్గము, దిగువున సుందరమైన 'ప్లానెటోరియం' (ఉపగ్రహాల దర్శిని)తో కొండ అత్యంత రమణీయముగా నుంది. ఆ గిరికి గల సింహద్వారమును తిలకించిన కన్నుల పండువుగా నుండును. ఆకొండకు, అందలి ప్రతీ ఆర్టికిల్‌కు (ప్రదేశాలకు, వస్తువులకు) ఒక మహాత్ముని పేరు పెట్టబడింది. [అర్ సింపుల్‌గా అది గాంధీ హిల్] ప్రకృతి సహజమైన చెట్లు గడ్డి మొక్కలు ఆ కొండకు హైలైట్. వీటన్నిటితో ఆ ఆ కొండ సుందర ప్రగతిలో వెలుగొందుచు ఆంధ్ర దేశంలో విహార కేంద్రముగా తేజిల్లు తున్నది.

శని ఆదివారాలు దానికి ఫుల్ కలక్షన్. కాలేజి విద్యార్థి విద్యార్థినులు, పురప్రజలు, (నూతన వధూవరులు) క్రొత్త జంటలు, విజిటర్స్‌తో కళకళాడుతుందా హిల్. సింగారించుకున్న వనితావతులు ఆ హిల్‌ను డామినేట్ చేస్తూంటారు. ఆదివారం లెడతెగకుండా యీవివీంగ్ షైర్ కొస్తుందో ముచ్చటైన మిత్రత్రయము. 'సీ అండ్ ఎంజాయ్' ఖాశీమ్, మాళి. విల్సన్‌ల త్రయములోని మొట్ట మొదటి ప్రిన్సిపిల్. ఎప్పటి యట్లే ఆదివారం కార్యక్రమాన్ని కొనసాగించిందా మిత్రత్రయము.

అరేయ్! ఘూర్ఖా ఎవడ్నో లాక్కొస్తున్నడ్రా' అన్నాడు సడన్‌గా విల్సన్.

'ఎవడ్నిరా మాళి! ఆగడ్డి గులాబి చేతులో లేదూ వాడేనా' అన్నాడు ఖాశీమ్ అటువైపు చేజూపుతూ.

'బ్లూ మేచ్ కలర్ డ్రస్ టక్ చేసి,శశికపూర్ హెయిర్ స్టైల్లో ఉన్నాడే వాడేరా ఖాశీమ్' అంటూ అటే చెయ్యి చూపించాడు మరి.

'అమ్మాయితో ఏమైనా పవర్‌ఫుల్ మెగ్నెటిక్ యాక్షన్ జరిపాడేమో మాళి' అన్నాడు విల్సన్ అమాయకంగా.

'కనుక్కుంటే తేలిపోయే ఎందుకీ వెధవ డౌట్స్' అంటూ ముందుకి రెండడుగులు వడిగా వేసి ఘూర్ఖాను సమీపించి రానీ వచ్చీ రాని హిందీలో అడిగాడు మాళి 'క్యాభాయీ.....క్యా హోగయా? ప్యారి.....లే జాతావో?'

'ఫువ్వు కోపారు... రెండు గంటా లాకవ్' అని ముక్తసరిగా జవాబిచ్చి అభిముఖంగా ముందుకి పోయాడు ఘూర్ఖా.

'ఏమిట్రోయ్! ఇలాంటి రూల్స్ కూడ ఉన్నాయెట్రిరా' ఆశ్చర్యంగా అన్నాడు ఖాశీమ్.'.

ఇంతలో వయ్యారంగా వీళ్ళను దాటి పోతోందో వనితల జంట. 'టాక్సీలు టాప్ గేర్‌లో వెళ్తున్నాయే గేర్ మార్చవా' అన్నాడు హాస్య ధోరణిలో విల్సన్.

రిప్పెగా ముసి ముసి నవ్వులు వెలువడి వేగం మరింత హెచ్చి నట్టనిపించింది. వాటి కనుగుణంగా మిత్రత్రయము చక్రాలు వడిగా వెళ్ళసాగాయి. సమయ స్ఫూర్తితో భుజాన్ని ఎఱ్ఱబుగ్గల చిన్నదాని భుజానికి మృదువుగా స్పృశించాడు మాళి.

'ఏంటోయ్ అసలు అలాప్రవర్తిస్తే గారింగారికేమైన ఆత్మశాంది లభిస్తుందా' క్విక్‌గా డైలాగ్ వదిలాడు ఖాసీమ్. మనది కేవలం సీ అండ్ ఎంజాయ్ అనే అంతరార్థముట్టి పడునట్లు.

ముందున్న యువతులు సడన్‌గా వాకింగ్ స్లో చేసారు.

'ఎంటా! వీడు మరీను...కొంపదీసి గాంధీగారి శిష్యుడవేం కాదు గదా' వెనక్కి తగ్గి విల్సన్ వైపు చూస్తూ అన్నాడు మాళి. కావలిస్తే...అడగండోయ్ నే నేమైనా అన్నానేమో...అంత మాత్రం నాకు బ్రెయిన్ లేదా? తరుణుల వైపుచూస్తూ దీనవదనంతో చెప్పాడు. సమాధానంగా ముసి ముసి నవ్వులు పెదవులపై చిందులాడాయి.

'కసుమాలు చూడరా...తుమ్మెదల నావ్వనిస్తున్నాయ్' అని అర్థంలేని వర్ణన కావించాడు విల్సన్.

'సహజమైన యీ కొండకు అర్టిఫీషియల్‌గా రూపాన్ని తయారు చేశారే కాని పొంతులకు, కళారాధకులకు, విహారాలకు వినోదాల కాకర్షణీయమైన పువ్వులే లేవు. జీవంలేని గడ్డి గులాభి, సువాసనలేని చెత్తపూలు తప్ప అక్కడ వేరే పుష్పాలే లేవు. కనీసము వో చక్కటి గులాభి పూ...వైన...అంటూ గులాభి పువ్వులు ముడుచుకున్న (పెట్టుకున్న) కనకాంబరం డ్రస్ అమ్మాయి వైపు క్రీగంటి చూపు విసిరాడు మాళి. పువ్వుల నేటప్పటికి ఆ అమ్మాయి ఇటే వాలు చూపులందించటం మాళి ముఖంపై చిఱునవ్వు ద్యోతికమవటం ఒక్క క్షణంలో జరిగి పోయాయి. నాలుగు కళ్లు ఒకే లైన్‌లో పడ్డాయి. వారి హృదయాలలో ప్రారంభ దశలోనే ప్రేమబీజ అంకురకరించి విస్తరించ సాగాయి. మాళి వర్ణన ప్రారంభించాడు. చూడుడు, విజయవాడ మహాపట్టణము-బ్యారేజ్‌పై యువకుల గుంపులకు, సతీపతుల జంటలకు-ఆరాట నిర్మూలనను, మన శ్యాంతిని నిర్మల పవనముల నందించే ఆ ప్రకాశమ్ బ్యారేజి, యెర్నేనీ మాన్షన్ సెంటర్‌లో రాజకీయ ప్రసంగాలు-ఎన్నికల ప్రచార సంఘాలు, అలంకార్ టాకీస్ సెంటర్‌లో అక్కినేని, ఎన్. టి. ఆర్ అభిమానసంఘాల కామెంటింగ్, మరోమూల టాక్ ఆఫ్ ది టౌన్ ట్రూప్, సినిమాలకు రిక్షాలలోను, బస్సులలోను, భూచరులై బాట, రాజబాటలను సందులను అతి సుందరముగా నలంకరించుచున్న సప్తవర్ణములు గల మోడరేట్ దుస్తులు ధరించిన ప్రజ...చూచుట మన కెంతయో ముల్లసముగా నున్నదీ...కొంచెం సేపు ఆగాడు కంటిన్యూ చేసాడు మాళి... నింగిన చూడుడు!పక్షులు.

'ఏమిటిరా విల్లీ! వీడు మరీ పౌరాణిక సినిమా డైలాగ్స్ వదులుతున్నాడు. వీరకుమారుడేం కాదు కదా అంటూ వర్ణన సంపూర్తిలో అందుకున్నాడు ఖాశీమ్'

'ఏరా! బోరుకొడ్తుందా...మాటిలో కుషి అన్నట్లూ యీ షేరులో ఆ పిచ్చిమాతలు...మానెయ్యనా' అడిగాడు మాళి మిత్రుల ముఖాలవంక చూస్తూ.

'ఎంతమా టెంతమాట ..? ధారా వాహితంగా కొనసాగించండి తమరి కవిత్వాన్ని అన్నాడు విల్సన్. ముక్కుపై వేసుకుంటూ ప్రారంభించాడు మాళి' ఆ పక్షులు... సంఘీభావముతో నివాసాల కేగుచున్నవి.....అంతటి గుణము మానవుల కున్నదా! జంటకై తపించుచు వెనుకబడిన ఆ విహంగము.....

'అయ్యో! పాపం' అంటూ ఒక్కసారిగా విల్సన్ మాళి ఖాశీమ్ ఓదార్చ సాగారు వాక్యసంపూర్తిలో ఆ మాటల నర్థము చేసికొనుచుండ లతాంగనల మీదుగా మాళిచేతిని దించుచు మన్మథ బాణం ప్రయోగించటం అదే సమయంలో రతీదేవిలా...ఆ కోమలి స్మృతి కల్పడం వాళ్ళ ప్రణయ సౌధానికి మెట్లేర్పడ సాగాయి. 'అరేయ్! ఈ వూరి ఇరుకురోడ్లకు మునిసిపాల్టి వారేసిన కంకరగుట్టలు-ఆ ట్రాఫిక్‌కు, అచటి బాటకు ఎంత క్షోభ నిచ్చుచున్నావో వీక్షించుదూ...' అని చలాకీ జోక్ వేశాడు విల్సన్-ఒక్క క్షణం నవ్వు లావరించా యా ప్రదేశమంతా. ఎఱ్ఱ బుగ్గ లమ్మాయి కిలకిల నవ్వు సుందరంగా మీటింది మాళి వీణామదిని.

మాళి యథావిధిగా వర్ణించ సాగాడు-

'ఆయా సెంటర్‌లలో సినిమా హాల్స్ గగనమున జ్యోతుల్లా ప్రకాశిస్తున్నాయి. ఇటు యీ కొండ ఆటు దుర్గాద్రి మధ్య లోయలో నున్నట్లు చక్కటి సౌధాల ఎత్తు పల్లాలతో కడు మనోహరముగా కన్పడుచున్నదీ పురము. సంధ్యారుణ కాంతులు కృష్ణవదిపై బడి వివర్ణమగుచూ క్షణానికో రంగు మారుచున్న ఆ దృశ్యములను తిలకించి నపుడు కలుగు యానందభావములు మనో ఫలకమునుండి చెరిగిపోవు. నిద్రకుపక్రమిస్తున్న భానునిక విరహ గీతిక లందిస్తున్న యా పద్మములు .. 'వ్చ్,వ్చ్' అని ముగ్ధురు వర్ణన సంపూర్తిలో సంతోషాన్ని వెలిబుచ్చే సరికి ముందున్న పద్మముఖి కవగాహనమైంది ప్రస్తుత పరిస్థితి. చూడవే, మరీ టూమచ్ అయిపోతున్నారే' అని మృదువుగా అంది వయ్యారాన్ని వలకబోస్తూ.

'ముఖాలు చూస్తుంటే చదువు సంస్కారాలున్న కాలేజి విద్యార్థినుల్లా వున్నారే...ప్యూర్ కనకాంబరం డ్రస్‌లోవున్న సుందరాంగి అచ్చంగా మన ఫేవరెట్ బ్యూటి ఎక్స్‌ట్రాస్ హేమమాలినిలా వుందిరా కదురా' అన్నాడు మాళి ఖాశీమ్ వైపు చూస్తూ.

'ఏమిటీ వీరు కవికుమారులై పోతున్నారే చనువుగా ఏకవచన ప్రయోగము కూడ చేస్తున్నారే' అంటూ ప్రేమపూరితంగా నయనాలను విశాలంచేసి ముఖార

విండాన్ని మాళి వైపు త్రిప్పిండా గులాబి పువ్వులను పెట్టుకున్న ఎలి బుగ్గల చిన్నది.

ఎలాగైతేనేం చివరకు మెమోరియల్ లైబ్రరీలో కదుగెట్టారు. రోజు యాత్రికుల సంఖ్యార్థమై ప్రవేశ పెట్టిన విజిటర్స్ బుక్‌లో పూర్తి పేర్లు సంతకాలు చేశారు. 'ఎవడోయ్ చూసేది మన డిగ్రీలు పూర్తయినదీ లేనిదీ... సంతకాల ప్రక్క డిగ్రీలని ఎవడు ఎత్తి చూపడు పెట్టండోయ్' అనిన ఖాశీమ్ మాటతో 'ఓ. కాం అని ముద్రించిండా మిత్రత్రయము. పిళ్ళ తరువాత రాధా బి. ఎస్. సి. ఉమా బి. ఎస్. సి. అని లిఖించిండా యువతుల జంట విజిటర్స్ బుక్‌లో, మాళి పేర్లు చూచి ఏమి అబ్జర్వ్ చేయనట్లే పూరుకున్నాడు. గాంధీ చిత్ర ప్రదర్శనము వీక్షించిన తరువాత, స్తూపాన్ని చూచుటకు పైకెక్క నారంభించారు. వెనుకకు తిరిగి అందరిగా చిన్న ఫోజు పెట్టి మాళి అన్నాడు-'రాధా...నీలమేఘ వర్ణుని ప్రేమించినదట....ఊహు...ఆరాధించినదట.... నిజమేనా.'

ఆ డైలాగ్‌కు రాధ పెదవులపై దోబూచులాడిందో చిఱునవ్వు. రాధ తృప్తిగా చేతిని హృదయానికి ఆన్చి దీర్ఘ శ్వాసవదిలి ప్రేమగా మాళిని చూచింది.

అన్ని ప్రదేశాలు దర్శించుట పూర్తయిన పిదప ఆ దరితో యీ ఐదుగురు కొండమ అవరోహించారు

'మనము సండే కలుసుకుందాం. తప్పక వస్తారుగా' అని రాధ ఉమల నుద్దేశించి ఇండైరెక్ట్‌గా అడిగాడు మాళి ఘాసీమ్ నన్నట్లు...రాధ సౌంజ్ఞతో తృప్తిగా సంతోషించాడు మాళి.

'గుడ్ నైట్' చెప్పి రాధవైపు ప్రేమగా వోమారు చూచి మాళి ఇంటి కేగినాడు.

♦ ♦ ♦ ♦

'ఏ కాలేజిలో చదువుందో' అని పరిపరివిధాల చింతిస్తున్న మాళిహృదయం లేబ్ రికార్డ్స్‌తో కాలేజి కెళ్తున్న రాధను రాధను చూచి తేలికపడింది. చూపుతో దేవి నారాధించి దేవి ప్రసన్నత నందుకొని క్లాసులో హాజరయ్యాడు మాళి. క్లాసులో జరుగుతున్న లెక్చర్ మాళి బుర్రకే యెక్కుట లేదు. తలపంత సూర్యాస్తమయ సమయమున ఏ విధంగా ఎడ్రస్‌లో రాధను కలుసుకోవాలన్న ఆత్రులే. ఆ త్రీహవర్స్ మైండ్‌ను కంట్రోల్ చేసుకొని ఓపికగా కూర్చున్నాడు. 'ఖాన్ట్ హావర్ బోరింగ్ సబ్జక్ట్ నేను వెళ్తునురా విల్లీ' అన్నాడు మాళి-వాడికేమి తెలుసు వీడు ప్రేమపిచ్చిలో పడ్డడాని మంచి ఇంట్రస్టింగ్ సబ్జక్ట్ నాక్కుదరదు నీవు వెళ్ళరా' విల్సన్, 'నీతో నాకేమి పనిరా మిత్రుడిగా చెప్పానంతే అన్నట్లు నిర్లక్ష్యంగా క్లాసు వదిలాడు మాళి అరగంట టాయిలెట్ చేసుకొని ఎడ్యుకేటెడ్ పర్సన్‌లా సింపుల్‌గా వచ్చాడు. మిత్రులు రాలేదు. రాధ అప్పుడే వస్తున్నది. మాళి ఆనంద మింతింతగాదు. సముద్ర కెరటాల్లా పొంగి పోయాడానాడు. శని ఆదివారాలు నిరాటంకముగా పెరిగి మమకారా లధికం కాసాగాయి. రాధ ఇంటిపరిస్థితుల ప్రభావం వలన మాళికి మాటివ్వలేక పోయింది. మాళిని ఎప్పుడు చూచెదనా అని తహతహలాడుతున్నదే కాని ధైర్యములేక ఇంటిని విడనాడకున్నది.

ప్రతీ శని, ఆదివారాలు హిల్ కురావటం కళ్లు కాయలగునట్లు చూడటం, నిరాశచెందటం, టైమ్ పాసవటం కోసం లైబ్రరీలో కూర్చోటం...ఉండబట్ట లేక ఏదో పుస్తకం తిరుగ వేయటం. ఇంట్రస్ట్ కలిగి కొనసాగించటం జరిగింది. ఆటోగ్రఫీ ఆఫ్ గాంధీజీ, ముక్తిమార్గం అనే మొదలైన పుస్తకము లందాసక్తి పెరగ సాగింది. ప్రేమసే దర్శన భాగ్యముకొఱకు కొండ నారోహించటం పైకెక్కిన తరువాత ముక్తిమార్గాన్వేషణకై భగవద్గీత మొదలైన మహాగ్రంథాలను పఠించటం మాళికి లలవాటయింది. మాళి హృదయంలో గాంధిగారి తత్వాలు లోతుగా నాటుకుపోయాయి, అమ్మాయిలను మోహంతో చూచుట.....మొదలైన చెడ్డలవాట్లు పూర్తిగా అంత మొందినవతనిలో.

తత్వగ్రంథాన్ని పుచ్చుకొని క్రిందకు దిగుచున్న మాళికి అందమైన అమ్మాయి తనను క్రాస్ చేస్తున్నట్లు లీలగా అనింది. ఆ దృశ్యంలో మాళి జాలీగా తిరుగుతూ తన మిత్రులతో కుషీగానున్న రోజులు టెలివిజన్ చిత్రాల్లా కళ్ళముందు మెదులాడ సాగాయి. 'తానీ విధంగా మారపోవుటకు కారణం? రాధ. ఆమె యెడల గల మమకారం నన్నింత నీతిజ్ఞుని గావించినది. నా సర్వస్వ ఆమెయే. ఇప్పుడు కాకపోయిన ఎప్పటికైన రాధనాదే. పాపమనె జిగటగల దొంగ పూచిలో నుండి ముక్తిమార్గాన్ని చూపించింది కూడ రాదే. నాకు స్వర్గలోక ప్రవేశానికి దోహదం కల్పించింది రాధే. తను ధరించిన లాల్చి పైజామాలను ఒక్కసారి చూచి రాధా నన్నెంతగా మార్చావు రాధా, ముక్తిమార్గాన్నోసంగావు.... ఆ సర్వేశ్వరుడు మనల నేకం చెయ్యడా' అని మాళి వాపోవసాగాడు. హృదయ భారంతో మాళి అడుగులు కూడ భారంగా పడసాగాయి, కళ్ళముందు వెయ్యి రాధలున్నట్లనిపిస్తుంది.